# జవాబు దొరకని ప్రశ్న

రచన:
శ్రీ పి. సోమినాయుడు.

"ఆడదై పుట్టే బదులు అడవి మానై పుడితే మెరుగు" ఇది పాత సామెత. కాని రామారావుని అడిగితే తక్కున చెప్తాడు—"ఇంటికి పెద్దకొడుకై పుట్టే బదులు ఇలలో ఇంకేవిధంగా పుట్టినా ఫరవాలేదు" అని. సారీ! రామారావు స్వతహాగా అలా అనే మనిషికాదు సుమా! కాని అతనిపై నున్న బాధ్యతలు అతనిచేత ఆవిధంగా పలికిస్తాయి అపుడపుడు. రామారావు ఎప్పుడూ అనుకొంటూవుంటాడు. తను పూర్వజన్మలో ఏనాటి పాపమో చేశాడు, అందుకే ఈజన్మలో ఒక ఇంటికి పెద్దకొడుకై పుట్టాను అని.'

రామారావు ఇంటర్మీడియేట్ బొటాబొటి మార్కులతో ప్యాసై కాలేజిలో బి. కాం. లో సీటు భగీరథ ప్రయత్నంమీదపొందాడు. అపుడే తెలిసింది రామారావు వాళ్ళ నాన్నగారైన లక్ష్మీపతికి. ఏమని? ఎవరి కాళ్లు సైత్తగా వుంటాయో, ఎవరికాళ్ళు మోటుబారిపోయి వుంటాయో. లక్ష్మీపతిగారికి ఆ పేరు నేతిబీరకాయవంటిది పేరుకు మాత్రమే. చాలీచాలని తాలూకాఫీసు గుమాస్తా వుద్యోగం, కుచేలసంతానాన్ని జ్ఞప్తికి తెచ్చే సంతానం. 'తినగ తినగ వేప తియ్యనంటారు' కాని లక్ష్మీపతిగారు ఎన్ని సంవత్సరాలు సంసారం మోసినా రోజూ ఏదో దిగులే. లక్ష్మీపతిగారి ప్రతిబింబమే రామారావు అందుకేనేమో పెద్దకొడుకుగా పుట్టాడు.

◆ ◆ ◆

సాయంత్రం ఐదు కావస్తుంది. అపుడే కాలేజీ వదిలారు యువతీ యువకులు జంటలు జంటలుగా వస్తున్నారు. అందరిలోనూ ఉత్సాహం వెల్లివిరుస్తుంది. కాని అందులో ఒకనికద్దుక మాత్రం ఉత్సాహం వెళ్ళలేదు. అతనేదో పరధ్యానంగా వున్నాడు, ఏదో ఆలోచిస్తున్నాడు. అతనిని చూడగానే తెలుస్తుంది. ఈకాలంలో యువకుల్లో లేడని. ముఖంలో ఏమాత్రం వుత్సాహంకనిపించుటలేదు. తలమీద వెంట్రుకలు 'అబ్బా! మీరు నూనె రాసుకొనే పండుగ ఎప్పుడు వస్తుందా' అని ఎదురుచూస్తున్నట్టు వున్నాయి. బట్టలు చాలా రూపంగా వున్నాయి. రామారావుని నిలవేసిఅడుగుతున్నట్లున్నాయి. 'ఇంకా మమ్మల్ని ఎన్ని పట్లు పడతావో?' అని. జై ఆంధ్ర సమస్యకైనా జవాబు చెప్పవచ్చునేమో కాని ఆ బట్టలకు ఏం జవాబు చెపుతాడు. అందుకే రామారావు 'ప్రధానమంత్రులు మాట్లాడకుండావుందురు అన్నాడు'........ఆలోచిస్తూ వెళుతున్న రామారావు తక్కున ఆగాడు. కాలిబొటన వ్రేలుకి రాయి తగలడంవలన బొటాబొటా రక్తం కారిపోతుంది. అదే వేలుకి ఇంతకుముందుకూడా దెబ్బ తగిలింది. బాధ్యతలు మోసే మనిషిమీద అదేపనిగా బాధ్యతలు పడినట్లు తగిలిన వేలుకే మళ్ళీ మళ్ళీ దెబ్బ తగులుతుంది.

'హల్లో రామారావ్!' విశ్వం పిలుపుతో రామారావు ఈ లోకంలో పడ్డాడు.

'ఏంటిరా! ఎప్పుడూ ఏదో ఆలోచనలో వుంటావు? ఎప్పుడు ఉత్సాహంగా వుండడానికి ప్రయత్నించుము బ్రదర్'.

'ఊం! ఉత్సాహం' నిట్టూర్చాడు రామారావు మనసులోనే. తనకి తన ముఖానికి వుత్సాహం కూడానా? విశ్వంలాంటివాళ్లు ఉత్సాహంగా వుండటానికి వాళ్ళు ధనవంతులుగా పుట్టడమే కారణము. విశ్వం పుట్టినపుడు పాలు తాగడానికి ఇబ్బందిగా వుంటుందని అతనినోటికి బంగారు చెంచా తీశారు. అతను అంత ధనవంతుడు. కాని తను? విశ్వం బలవంతంగా హోటలుకి లాక్కుపోతుండగా రామారావు తాత్కాలికంగా ఆలోచనలు ఆపాడు.

◆ ◆ ◆

మరోసారి నిశ్చయించుకున్నాడు రామారావు గట్టిగా. తన తండ్రిని అడగాలి. ఏమైనాసరే, అడిగివెయ్యాలి. ఒక్కటి ఒక్కటంటే ఒకటి టెర్రికాటన్ జత కుట్టించ

---

నాకు కూడా ఎంత ఆనందముందో ముందు గ్రహించలేను' కాంతం జడలోని మల్లెపూలనాఘ్రాణిస్తూ తృప్తిగా అన్నాడు మాధవరావు.

'మీకు కూడా ఈ చీరలో ఆనందముందా!' ఆశ్చర్యంగా ప్రశ్నించింది కాంతం.

'అవును కాంతం' భార్యను తన వైపు తిప్పుకుంటూ అన్నాడు. 'ఈ చీరలో నువ్వెంత అందంగా వున్నావో తెల్సా! ఈ స్థితిలో నిన్ను చూసి నాకింత అందమైన భార్య వుందంటే నమ్మలేక పోతున్నాను. సుమా! ఇది నాకానందం కాదూ?'

'పోండీ!' సిగ్గుగా అంటూ భర్త హృదయంమీద తలానించుకొంది కాంతం.

పరిమళించిన ఇరువురి హృదయాల్లో అపూర్వమైన కాంతితో, అనురాగాన్ని విరజిమ్ముతూ రెండు మతాబాలు దివ్యంగా వెలిగాయ్.

మని. అవును. బి. కాం. చదవడ మేమిటి? మాసికలు వేసిన కాటన్ బట్టలు ధరించడ మేమిటి? ఎలాగైనా అడిగేయాలి. కాని అప్పుడే ఏదో బెరుకు. తీరా అడిగిం తర్వాత ఏమంటాడో తన తండ్రి. ఇప్పుడెందుకంటే? అంటే చెప్పెయ్యాలి. కాలేజీలో అందరూ నీటుగా డ్రెస్ చేసుకొని వస్తుంటే, తను ఈ కాటన్ బట్టలతో వాళ్ళ మధ్య తిరగలేకపోతున్నానని. మరోసారి గట్టి నిర్ణయం చేశాడు రామారావు.

లక్ష్మీపతిగారు భోజనం ముగించి వసారాలో మంచం వేసుకొని కూర్చున్నారు. ప్రియుడి దగ్గరకు తెల్లని చీర కట్టుకొని, తల్లో మల్లెపువ్వులు పెట్టుకొని వెళుతున్న ప్రేయసిలా, వెన్నెల ఎక్కడికో వెళుతుందేమో మరి? అంతటా తెల్లగా, చల్లగా వున్నది. లక్ష్మీపతిగారు చుట్ట తీసి వెలిగించారు. అప్పులు తీర్చడంలో తరిగిపోయే ఆస్తిలా చుట్ట కాలిపోతుంటే పెరిగిపోయే వడ్డీలా పొగ పైకి వెళ్ళిపోతుంది, మనిషికి మిగిలిన నిరాశలు బూడిదలా మిగిలిపోతుంది చుట్టచివర.

రామారావుకూడా భోజన మయిందనిపించి వసారాలోనికి వచ్చాడు. వాళ్ళ నాన్నతో బట్టలు గురించి మాట్లాడదా మనుకొంటున్నాడు గాని మరల ఏదో బెరుకు. ఎలాగయితే నేం ప్రధాన మంత్రిని 'సపరేట్ ఆంధ్ర' అడుగుదామని వెళ్ళిన మంత్రుల్లా గుండె దిటువు పరచుకొని మొదలు పెట్టాడు. అయితే అతనికి మిణుకు మిణుకు మంటూ చిన్న ఆశ వుంది, తన తండ్రి ప్రధాన మంత్రిలా చేయడని.

'నాన్నా' చాలా నమ్రతగా పిలిచాననుకొన్నాడు రామారావు.

లక్ష్మీపతిగారు ఉలిక్కిపడి 'ఏం రామూ?' అన్నారు.

'అదే నాన్నా! నా బట్టల గురించి మాట్లాడదామని' నసిగాడు రామారావ్.

'ఏంటి రామూ? సరిగ్గా చెప్పు, అసలు సంగతేమిటో'

'అదికాదు నాన్నా! మా కాలేజీలో అందరూ టెర్లిన్, టెరికాటన్ బట్టలు వేసుకొని ఎంతో నీటుగా ముస్తాబై వస్తున్నారు. వాళ్ళ మధ్య చినిగిపోయిన కాటన్ బట్టలు వేసుకొని.........'

'తలెత్తుకొని తిరగలేకపోతున్నావ్' పూర్తిచేశారు లక్ష్మీపతిగారు. ఒక నిట్టూర్పువదిలారు. 'చూడు రామూ! నీవు చిన్న కుర్రవాడివి కాదు, ఇరవైయేళ్ళ యువకుడివి. నీవు మన పరిస్థితులు అర్థం చేసుకొంటున్నా వనుకున్నాను.'

'అదికాదు నాన్నా' అడ్డురాబోయాడు రామారావు.

'నాకు తెలుసు బాబు! నీ బాధేమిటో, కాని రామూ! ఒక్కసంగతి ఆలోచించు. మీ కాలేజీలో ఖరీదయిన బట్టలు వేసుకొనేవా రందరూ శ్రీమంతులబిడ్డలు. వాళ్లకు డబ్బుకు కొఱతలేదు విచ్చలవిడిగా తిరుగుతారు. అందినంత ఖర్చుపెడతారు. కాని నీ పరిస్థితికి వాళ్ళ పరిస్థితికి కాకికీ కోకిలకు వున్నంత వ్యత్యాసం వుంది. నీవు మా ఇంటికి పెద్ద కొడుకువి. నీతర్వాత నీ తమ్ముళ్లున్నారు. నీవు టెరికాటన్ బట్టలు వేసుకొంటే వాళ్ళూ అవే కావాలంటారు. నీ ఒక్కడికంటే పట్టించగలను కాని వాళ్లకు ఎక్కడనుండి తేగలను. ఆలోచించు బాబు!' అంటూ లక్ష్మీపతిగారు గట్టిగా నిట్టూర్చారు.

రామారావు దృష్టి ఒకచోటపడ్డది. ఒక పిల్లి బల్లి కోసం గోడమీదకు ఎగురుతుంది, కాని బల్లి చాలా ఎత్తులో వుండుటవలన దభాలున పడిపోతుంది .. కాని ఆబల్లిని పట్టుకోలేకపోతుంది, రామారావు అనుకొన్నాడు, 'అవును తన పరిస్థితి అలాంటిదే. శ్రీమంతుల బిడ్డల్ని చూసి వాళ్ళని అందుకోవాలనుకుంటాను కాని అది తనకు సాధ్యంకాదని తెలిసికూడా వూరుకోడు. రామారావు అక్కడినుండి నిష్క్రమించాడు.

◆ ◆ ◆

రామారావు పరధ్యానంగా నడుస్తున్నవాడల్లా ఆగిపోయాడు కాలేజీ మెట్లదగ్గర. కాలేజీ ప్యూన్ ఏదో లెటర్ చేతిలోపెట్టి వెళ్ళిపోయాడు. రామారావు అది విప్పి చదువుతున్నాడు. సాయంకాలం మీతో మాట్లాడాలి, 4 గంటలకి లైబ్రరీకి రండి.

—'సుజాత' అని వుంది.

ఎవరబ్బా ఈ సుజాత అని ఆలోచించుకొని జ్ఞాపకం రాక వూరుకొన్నాడు, కాలేజీ లైబ్రరీకి వెళ్ళడానికి నిశ్చయించుకొన్నాడు రామారావు.

* * *

రామారావు ఏదో చదువుకొంటున్న వాడల్లా పలుకరింపుతో తలెత్తి చూశేడు ఎవరో యువతి, ఎవరో కాదు ఆమె తనని తాను పరిచయం చేసుకోవడంవలన ఇదే కాలేజీలో చదువుతున్న యువతి సుజాతగా గుర్తించాడు.

'రమ్మన్న టైమ్‌కి వచ్చారు థాంక్సండి' అంటూ సుజాత రామారావుకి కొంచెం దూరంలో కూర్చుంది లైబ్రరీలోనే.

'మీరు నాతో ఏదో మాట్లాడాలని' ........

'అవునండి. నేనే పిలిపించాను. మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలని, చూడండి నాకు కవిత్వంరాదు,

ఇది మొదటి పాయింట్. రెండవ పాయింట్ ఏ యువతీ తనకు తానుగా తన ప్రేమను బయటపెట్టదు కాని నేను పెడుతున్నాను. నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మీకు అభ్యంతరం లేనిపక్షంలో మనం శాశ్వతంగా కలిసివుండవచ్చు" సుజాత తను చెప్పదల్చుకున్నదేదో చెప్పి వూపిరి పీల్చుకొని ఆగింది.

రామారావు సుజాత చెప్పింది మరోసారి మననంచేసుకొన్నాడు, ఆ తర్వాత మెల్లిగా తలెత్తి 'చూడండి సుజాతాగారూ! మిమ్మల్ని నొప్పిస్తున్నందుకు క్షమించండి. నేను మీ ప్రేమకు అర్హుడను కాను. ఎందుకంటే, నేను చేసుకొన్న పాపమే. మా ఇంటికి పెద్దకొడుకుని, ఇంకా పెళ్లిళ్ళు కావలసిన చెల్లెళ్ళు వున్నారు. ఇలాంటప్పుడు బాధ్యతనుండి పారిపోయి, వర్ణాంతర ప్రేమ వివాహం అదీనూ కానీ సంపాదన లేకుండా మిమ్మల్ని చేసుకోవడం అసాధ్యం. దయచేసి నన్ను మరచిపొండి' అంటూ మెల్లిగా లేచి బయటకు వెళ్లిపోతున్న అతనిని చూస్తున్న సుజాతకు అతని చేతుల్లోని పుస్తకంపై దృష్టిపడ్డది 'జవాబుదొరకని ప్రశ్న' అవును, రామారావుగారి జీవితం జవాబు దొరకని ప్రశ్నే అని నిట్టూర్చింది.

◆ ◆ ◆

రామారావు భారంగా అడుగులు వేస్తున్నాడు తనంత దురదృష్టవంతుడు లేడు. లేకపోతే అందం, ఆకర్షణ, ఐశ్వర్యం, అంతస్తువున్న సుజాత తనను మనసారా ప్రేమించడమేమిటి, తను తిరస్కరించడమేమిటి, అయినా తిరస్కరించక గత్యంతరమేమిటి?... అని ఆలోచిస్తూ పార్కులోనికి నడిచాడు. పార్కులోని రేడియోలో నుండి ఘంటసాల గొంతు వినబడుతున్నది. 'రానిక నీ కోసం సఖీ-రాదిక వసంతము' అంటూ.

అవును నాకు రాదు వసంతం నా జీవితానికి లేదు మృదుత్వం అంతే నా జీవితం అంతే, ఏ 30 ఏళ్ళో 40 ఏళ్ళో వచ్చినప్పుడు తన తండ్రి చూసిన ఏ పిల్ల మెల్లోనో తను తాళికట్టాలి. అంతే- సుజాత లాంటి అమ్మాయి 'తనకు దొరకదు ఛీ! ఛీ! ఇదీ ఒక బ్రతుకేనా? భగవంతుడుకి అందరూ బిడ్డలే అంటారు. మరి అలాంటప్పుడు నాలాంటి వారిమీద పక్షపాతం ఎందుకో భగవంతుడికి.' భారంగా నిట్టూర్చాడు రామారావ్—సారీ—ఒక ఇంటికి పెద్ద కొడుకైనా రామారావ్ మాత్రమే.

# దేశము...!

ఇదేనా మన భారత దేశము.
ఇదేనా మన స్వతంత్ర్య దేశము.
సత్యమే జయమని చాటిన దేశము.
ధర్మానికి తల ఒగ్గిన దేశము.
కూటికి వాచని ఐశ్వర్య దేశము.
అన్నపూర్ణగా వెలసిన దేశము.
నిత్య పైరులతో నిండిన దేశము.
ఐకమత్యముగా మెలిగిన దేశము.
పరోపకారమే పరమావధని
ఢంకా కొట్టి చాటిన దేశము.
బీద సాదలు తిరగని దేశము.
చమటోడ్చి పని చేసిన దేశము.
స్వార్ధ మనిన ఎరుగని దేశము.
బానిసత్వాన్ని ద్వేషించిన దేశము.
స్వాతంత్ర్యానికై త్యాగించిన దేశము.
యీ (వి)నాయకులకు చిక్కింది
అన్ని విధాల నలిగింది.

—శ్రీ కాద ఆనందరావు.

